సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేదీ: 31/05/2019**

## ఆర్డ్‌నన్స్ ఎక్విప్‌మెంట్ ఫ్యాక్టరీ ప్రారంభిక్ సహకారి బ్యాంక్ లి., కాన్‌పూర్, (యు పి) - జరిమానా విధింపు

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 **(**కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు)**,** సెక్షన్ 47A (1)(c) [సెక్షన్ 46 (4) తో కలిపి] క్రింద తమకు దఖలుపరచిన అధికారాలతో**,** భారతీయ రిజర్వ్ బ్యాంక్**, ఆర్డ్‌నన్స్ ఎక్విప్‌మెంట్ ఫ్యాక్టరీ ప్రారంభిక్ సహకారి బ్యాంకు లి., కాన్‌పూర్, (యు పి)** పై, రూ**.** 2,00,000 (రెండు లక్షల రూపాయిలు) నగదు జరిమానా విధించినది. ఇంటర్-బ్యాంక్ గ్రాస్ అండ్ కౌంటర్ పార్టీ ఎక్స్‌పోజర్ పరిమితులు మరియు పరపతి సమాచార కంపెనీలలో సభ్యత్వానికి సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలు, మార్గదర్శకాలు ఉల్లంఘించిన కారణంగా, ఈ జరిమానా విధించబడింది.

భారతీయ రిజర్వ్ బ్యాంక్**,** పైన పేర్కొన్న బ్యాంకుకు, షోకాజ్ నోటీస్ జారీ చేసినది. దీనికి బ్యాంక్ ఎట్టి వ్రాతపూర్వక జవాబు ఇవ్వలేదు. ఈ విషయమై నిజానిజాలు, పరిశీలించిన పిమ్మట**,** ఉల్లంఘనలు నిరూపించబడినట్లు**,** అవి నగదు జరిమానా విధించదగినవేననీ, రిజర్వ్ బ్యాంక్ నిర్ధారణకు వచ్చినది.

**అజిత్ ప్రసాద్**
అసిస్టెంట్ అడ్వైజర్

**పత్రికా ప్రకటన: 2018-2019/2828**